నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

అంగన్‌వాడీ ఆయాను సన్మానించిన బీఆర్‌ఎస్ నాయకులు

నవతెలంగాణ-తలమడుగు

అంగన్‌వాడీ ఆయా వెంకటమ్మను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని మూడో అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న వెంకటమ్మ జనవరి 26న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా అవార్డు అందుకోగా శనివారం ఆయమ్మను బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే అంగన్‌వాడీ కేంద్రం టీచర్ మంజులకు ఉత్తమ అవార్డు వచ్చిందని అన్నారు. ఈ సంవత్సరం ఆయమ్మకు అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు విద్యాతో పాటు ఆటపాటలు, చురుకుగా పనిచేసిన అంగన్‌వాడీ సిబ్బందిని గుర్తించి, ఈ అవార్డులు అందించడం జరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీలకు వేతనాలతో పాటు భవనాలు మంజూరు చేసి పిల్లలకు పౌష్టికాహారం అందించినట్లయితే ఆరోగ్యంతో పాటు శరీరకంగా పెరుగుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాటిపల్లి సునీతరెడ్డి, నాగారెడ్డి, ఆసం రవి, మేకల రవికాంత్, అభిరాంరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ మంజుల, పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

లేబర్ కార్యాలయం ఎదుట మంచిర్యాల కార్మికుల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడంలో కార్మికశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మంచిర్యాల జిల్లా దేవాపూర్‌లోని ఓరియంట్ సిమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం ఆదిలాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలతో హోరేత్తించారు. 2019 సంవత్సరం నుంచి ఇప్పటివరకు గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడంలేదని మండిపడ్డారు. దాదాపు ఐదు సంవత్సరాలు గడిచిపోతున్నా సంబంధితశాఖ అధికారులు సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు కంపెనీ యాజమాన్యాలు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, అనేక సమస్యలతో సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి గుర్తింపు ఎన్నికలను వాయిదా వేస్తూ రావడం సమంజసం కాదని పేర్కొన్నారు.

ఎంపీ స్థానంపై గురి..!

- బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు
- టికెట్ల కోసం అధిష్ఠానాల చుట్టూ ఆశావహుల చక్కర్లు
- అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కంటే బీఆర్‌ఎస్‌కే అధిక ఓట్లు
- ఆసక్తికరంగా మారనున్న లోక్‌సభ సమరం

లోక్‌సభ ఎన్నికల సమరానికి త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనుంది. ఇప్పటి నుంచే ఎన్నికల బరిలో నిలిచేందుకు ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానమైన ఆదిలాబాద్ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికలు ముగిసిపోవడం.. అతి త్వరలోనే లోక్‌సభ ఎన్నికలు జరుగనుండటంతో అందరి దృష్టి వీటిపైనే కేంద్రీకృతమైంది. ఆయా పార్టీల నుంచి బరిలో నిలిచేందుకు పలువురు ఆశావహులు సిద్ధమవుతున్నారు. టికెట్ల కోసం పార్టీల అధిష్టానాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ముఖ్య నాయకులను ప్రసన్నం చేసుకుంటూ టికెట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ఇది వరకే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన వారితో పాటు కొందరు కొత్త వ్యక్తులు సైతం పార్లమెంటు బరిలో నిలిచేందుకు సిద్ధం కావడం ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంటు స్థానంలో బీజేపీ కంటే బీఆర్‌ఎస్‌కే అధిక ఓట్లు రావడం గమనార్హం.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిపోవడం..అధికారం మారిపోవడం చకచక జరిగిపోయాయి. పదేండ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన బీఆర్‌ఎస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడి అధికారాన్ని కోల్పోయింది. రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్సాహంతో కనిపిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మాత్రం అసెంబ్లీ ఫలితాలు తారుమారయ్యాయి. ఇక్కడ బీజేపీ ఏకంగా నాలుగు స్థానాలు గెలుచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సైతం నాలుగు స్థానాలతో సరిపెట్టుకోగా.. బీఆర్‌ఎస్ రెండింటికే పరిమితమైన విషయం తెలిసిందే. ఇక అన్ని పార్టీల దృష్టి రానున్న లోక్‌సభ ఎన్నికలపైనే కేంద్రీకృతమైంది. ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన ఆదిలాబాద్ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆయా ప్రధాన పార్టీలు భావిస్తుండటం ఆసక్తికరంగా మారుతోంది. ఇక్కడ బీజేపీ సిట్టింగ్ స్థానాన్ని మరోసారి నిలబెట్టుకోవాలని ఆరాటపడుతుండగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ స్థానాన్ని కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఫలితాలు చవిచూసినా..పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటి పట్టు నిలుపుకోవాలని బీఆర్‌ఎస్ భావిస్తుండటం ప్రాధాన్యంశంగా మారింది.

బీఆర్‌ఎస్‌కే అధిక ఓట్లు..!

ఆదిలాబాద్ పార్లమెంటు స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. సిర్పూర్, ఆసిఫాబాద్, ఖానాపూర్, ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ముధోల్ ఈ పార్లమెంటు పరిధిలోకి వస్తాయి. ఇందులో సిర్పూర్, ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్ స్థానాలు బీజేపీ గెలుచుకోగా.. ఆసిఫాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ విజయం సాధించింది. ఖానాపూర్ ఒక్క స్థానాన్ని మాత్రం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. విశేషమేమిటంటే బీజేపీ నాలుగు స్థానాలు గెలిచినా..ఓట్ల పరంగా బీఆర్‌ఎస్ కంటే తక్కువగానే వచ్చాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో 13,07,985 ఓట్లు పోల్ కాగా..బీజేపీ కంటే బీఆర్‌ఎస్ 16,515 ఓట్ల మెజారిటీ సాధించింది. ఇందులో బీఆర్‌ఎస్ 4,65,476 సాధించగా..బీజేపీకి 4,48,961ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 2,52,286ఓట్లు సాధించింది. ఇతరులు 1,41,262 ఓట్లు సాధించారు. ఈ లెక్కన బీజేపీ అధిక సీట్లు సాధించినా..ఓట్ల పరంగా మాత్రం బీఆర్‌ఎస్‌కే అధికంగా రావడం గమనార్హం. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామనే ధీమాతో ఈ లోక్‌సభ స్థానాన్ని కైవసం చేసుకోవాలని భావిస్తుండగా.. కేంద్రంలో అధికారంలో ఉండటంతో పాటు సిట్టింగ్ స్థానాన్ని మరోసారి నిలబెట్టుకోవాలని బీజేపీ అనుకుంటోంది. మరోపక్క సీట్లు రాకపోయినా అధికంగా ఓట్లు సాధించామనే ధీమాతో బీఆర్‌ఎస్ సైతం ఈ స్థానం గెలుచుకోవాలని భావిస్తుండటం ఆసక్తికరంగా మారింది. మరోపక్క ఆయా పార్టీల నుంచి బరిలో దిగేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నారు. ఇది వరకే పోటీ చేసిన వారితో పాటు కొత్తవారు సైతం బరిలో నిలిచేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇప్పటికే పట్టణాలు, మండల కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తుండటం లోక్‌సభ ఎన్నికలను ఆసక్తికరంగా మారుస్తోంది.

వచ్చే నెల 2న జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి..!

- ఇంద్రవెల్లిలో సభ.. నాగోబా ఆలయం సందర్శన
- ముఖ్యమంత్రిగా తొలిసారి జిల్లా పర్యటన
- ఏర్పాట్లు పూర్తిచేస్తున్న అధికారులు



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు రానున్నారు. ఫిబ్రవరి 2వ తేదీన ఆయన పర్యటన ఖరారైనట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన స్మృతివనం ప్రారంభించడంతో పాటు నాగోబా ఆలయాన్ని దర్శించుకోనున్నట్లు తెలిసింది. మరోపక్క ఇంద్రవెల్లిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఇందుకు అధికారులు సభాస్థలిని సిద్ధం చేస్తున్నారు. తాజాగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ గౌస్ ఆలం, ఇతర అధికారులు శనివారం ఇంద్రవెల్లిలో సభా స్థలిని పరిశీలించారు. మరోపక్క ఎన్నికల సమయంలో టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ఇంద్రవెల్లి నుంచే ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఉమ్మడి జిల్లాలోని నిర్మల్‌లో నిర్వహించిన ర్యాలీలో తొలిసారి రేవంత్‌రెడ్డి పాల్గొన్నా.. కొద్ది రోజులకే దళిత, గిరిజన దండోరా పేరుతో ఇంద్రవెల్లిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనాలు తరలిరావడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం కనిపించింది.ఈ సభ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది.

ముఖ్యమంత్రిగా తొలి పర్యటన..!

ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డి తొలిసారి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నెల 26వ తేదీ నుంచి జిల్లాల పర్యటన చేపడుతానని ఇది వరకే ప్రకటించిన ఆయన తొలిసారి ఇంద్రవెల్లికి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక్కడ నూతనంగా నిర్మించిన స్మృతివనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం నాగోబా ఆలయాన్ని దర్శించుకోని పూజలు చేయనున్నట్లు తెలిసింది.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పెంబి

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో 36 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. అంతకు ముందు మండలంలోని శేట్‌పల్లి, కొలంగూడాలో రూ.5లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాల భవన ప్రారంభానికి వెళ్లగా శిలా పథకంపై తనపేరు లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనాన్ని ప్రారంభించకుండా వెళ్లిపోయారు. సమయపాలన పాటించాలని, అధికారులైనా నాయకులైన ప్రోటో కాల్ పాటించాలని అన్నారు. అధికారులు ఇష్టం వచ్చిన రీతిలో పని చేస్తున్నారని మండిపడ్డారు. అధికారులు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీఓ సుధాకర్, ఎంపీఓ రత్నాకర్ రావు, సర్పంచ్ రాధా శ్రీనివాస్, సీడీపీఓ సరిత, సూరప్‌వైజర్ నిర్మల, శ్రీలత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, నాయకులు తులాల శంకర్, గుడిసె రమేష్, గుగ్గిల భూమేష్, సల్ల ప్రశాంత్ రెడ్డి, వెడ్మ శేఖర్ ఉన్నారు.

నేడు పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-నార్నూర్

తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు అవగాహన పరీక్షలు నిర్వహించనునట్టు విద్యార్థి సంఘం నాయకులు కొట్నాక్ సక్కు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం జామడ, తాడిహత్నూర్, మాన్కాపూర్, నార్నూర్, భీంపూర్ ఆశ్రమ పాఠశాలలో పరీక్షల నిర్వహణకు విద్యార్థుల వివరణ సేకరించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థుల భయాలను తొలగించేందుకు ఈ అవగాహన పరీక్షలు నిర్వహిస్తునట్లు తెలిపారు.

ఉత్తమ ఆరోగ్య కార్యకర్తలకు సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న పిప్పల్‌ధరి సబ్ సెంటర్‌కు సంబంధించిన ముయ్యాలమోతిని, మావల ఏఎన్ఎం నజియాను అంకోలి సిబ్బంది. డా.సర్వరాజ్, సుభాష్, యశోదా, వసంత, లక్ష్మీ శ్యామలను సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. డా.సర్వరాజ్, బి.సుభాష్‌లు మెమోంటోలు అందించి, వారిసేవలను కొనియాడారు. అలాగే మావల సబ్ సెంటర్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎం నజియాబాను ఉచితంగా చేస్తున్న సేవలను గుర్తించి శాలువాతో సన్మానించి మెమోంటోను అందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు గంగామణి, ధృపద, ఆరోగ్య సహాయకులు ఈశ్వర్‌రెడ్డి, నారాయణ, ప్రేమ్‌సింగ్, మమత, లలిత, తార, శ్రీదేవి, ఇందుబాయి, ఈశ్వరీదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే సమాచారం ఇవ్వాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎవరైనా పోకిరివాళ్లు ర్యాగింగ్ చేస్తే సమాచారమివ్వాలని షీటీం బృందం సభ్యులు తెలిపారు. శనివారం పట్టణంలోని పలు పాఠశాలల్లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాఠశాల, కళాశాల అమ్మాయిలు పోకిరి వాళ్లతో జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా ర్యాగింగ్, చేసిన ఏడిపించిన వెంటపడి వేధించిన, ప్రేమా పెళ్లి అంటూ వెంటపడిన తమకు వెంటనే సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని షీటీం బృందం సభ్యులు సూచించారు. ఫోన్ చాటింగ్, వాట్సాప్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయాలు పెంచుకోవద్దని అన్నారు. వాటి ద్వారా మోసపోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇటువంటి నేరాలు జరిగిన వెంటనే షీటీం నెంబర్ 8712659953కి కాల్ చేయాలని, సైబర్ నేరాలు జరుగుతే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. సిటీకి అవతల ఉన్న పిల్లలకు నడుచుకుంటూ వచ్చే పిల్లలకు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 100కి కాల్ చేయాలని వివరించారు. మైనర్ అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే పోక్సో యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలిపారు. ఈ ప్రోగ్రాం లో స్కూల్ టీచర్లు, షీటీం బృందం అధికారులు బి.సుశీల, జి.సత్యం మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం లబ్ధిదారులు 6 గంటల పాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారులు తమ వెంట చిన్న పిల్లలు తీసుకురావడం దాదాపు 6 గంటల పాటు బోజనం లేకుండా, ఎమ్మెల్యే కోసం వేచి చూస్తూ అవస్థలు పడ్డారు. ఇదే రోజు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు భూమిపూజ చేశారు. అంతే కాకుండా క్యాంపు కార్యాలయం పూజా కార్యక్రమం ఉండటం వల్ల ఆలస్యంగా కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి వచ్చారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి నవిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థులకు విడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, కేజీబీవీ అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-ఖానాపూర్

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు మంజూరు అయినా 36 చెక్కులు పంపిణీ చేశారు. అంతకుముందు మండలంలోని శేట్‌పల్లి, కొలంగూడాలో ఒక్కొక్కటి రూ.5లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభానికి వెళ్లగా నూతన భవనానికి శిలాఫలకం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోలాంగూడాలో శిలాఫలకం లేదని అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించకుండా తిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని, అధికారులైనా నాయకులైన ప్రోటో కాల్ పాటించాలని అన్నారు. అధికారులు ఇష్టం వచ్చిన రీతిలో పని చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వప్నిల్‌రెడ్డి, సర్పంచ్ రాధా శ్రీనివాస్, సీడీపీఓ సరిత, సూపర్‌వైజర్ నిర్మల, శ్రీలత, ఎంపీడీఓ సుధాకర్, ఎంపీఓ రత్నాకర్‌రావు, తహసీల్దార్ లక్ష్మణ్, నాయకులు తులాల శంకర్, గుడిసె రమేష్, గుగ్గిల భూమేష్, సల్ల ప్రశాంత్ రెడ్డి, వెడ్మ శేఖర్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ను ప్రజలు తిరస్కరించినా మారడం లేదు

- లహరి బస్సుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



నవతెలంగాణ-హాజీపూర్

బీఆర్‌ఎస్ పాలన నచ్చకనే ప్రజలు తిరస్కరించారని అయిన నాయకులు మారడం లేదని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల ఆర్టీసీ డిపోకు కొత్తగా మంజూరైన లహరి స్లీపర్ ఏసీ, నాన్ ఏసీ బస్సులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. శనివారం ఆర్టీసీ డిపోలో పూజలు చేసి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల ప్రయాణికులకు కొత్త బస్సులు సౌకర్యంగా ఉంటాయని అన్నారు. ఆర్టీసీ డిపోలో పనిచేసే మహిళలకు ప్రత్యేక విశ్రాంతి గది నిర్మించాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ఆర్టీసీలో స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరెస్‌ను ప్రజలు తిరస్కరించినా ఇంకా కాంగ్రెస్‌పై దుమ్మెత్తిపోయడం శోచనీయమన్నారు. బీఆరెస్ నేతలు పద్ధతులు మార్చుకోకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయడం లేదని తెలిపారు. రోజు తాగునీరు సరఫరా చేస్తున్నామని కొన్ని సమస్యలు ఉన్నా వాటిని కొద్దిరోజుల్లో పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావులాగా హామీలు ఇచ్చి మాట తప్పనని స్పష్టం చేశారు. 100 ఫీట్ల రోడ్, ఓవర్ బ్రిడ్జి హామీలు ఏమయ్యాయని నిలదీశారు. సీఎం.రిలీఫ్ ఫండ్ ఇప్పటికి అనేక మందికి ఇప్పించానని మరికొన్ని మంజూరు కానున్నాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకువెళ్లాడని విమర్శించారు. ఎన్నికల ముందు రూ.8,600 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించి కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ లా గా హామీలు ఇచ్చి మాటతప్పే నైజం కాంగ్రెస్‌ది కాదని అన్నారు. ఆరు హామీలు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్, అసిస్టెంట్ మేనేజర్ దేవపాల పాల్గొన్నారు.

జిల్లాలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ల బదిలీలు

నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఉన్నతధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసిన రమేష్ బాబు సీఎస్‌బీ-4 రామగుండంకు, బెల్లంపల్లి వన్ టౌన్ పీఎస్‌లో పనిచేసిన బన్సీలాల్ శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు. అలాగే మంచిర్యాల్ రూరల్‌లో పనిచేసిన టి.సంజీవ్ ఏంజెడ్-1 ఆఫీస్‌కు బదిలీ కాగా అతని స్థానంలో సీసీఆర్బీ రామగుండంలో విధులు నిర్వహించే ఆకుల అశోక్ బదిలీ అయ్యారు.

జాతర వేలం పాట రూ.3.73 లక్షలు

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలో నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా రూ.3.73 లక్షల వేలం పాట నిర్వహించగా వేలం పాటను కమాన గ్రామానికి చెందిన నగోసె భీంరావు దక్కించుకున్నారు. ప్రతి సంవత్సరంలాగా ఈ సంవత్సరం కూడా వేలం పాట నిర్వహించడం జరుగుతుందని శివకేశవ ఆలయం చైర్మెన్ గాదె ప్రవీన్‌కుమార్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ వేలం పాట నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేలంలో సర్పంచ్ బండె తుకారాం, ఉప సర్పంచ్ పవన్‌సాయి, కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

యువతను క్రీడల్లో ప్రోత్సహించేలా కృషి

నవతెలంగాణ-బోథ్

యువతను క్రీడాల్లో ప్రోత్సహించేలా కృషి చేస్తానని పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన్న అన్నారు. మండలంలోని సొనాల గ్రామంలోని యువకులకు క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సాహించే ఉద్దేశంతో క్రీడా సామాగ్రి అందించామని తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సాయి కృష్ణ, కార్యదర్శి పాటిల్ అమృతరావు, సలహాదారులు పాశెట్టి రమేష్, కసిరే పోతన్న, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దినేష్ కుమార్, నాయకులు లంక విజయ్, సంతోష్, సోన్న హరీష్, ఉదయ్ కిరణ్, కొండమడుగు హరీష్, క్రాంతి పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన నాయకులకు సమూచిత స్థానం

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

కాంగ్రెస్‌లో నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలు, నాయకులకు సమూచిత స్థానం దక్కుతుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్ అన్నారు. శనివారం ఎలక్ట్రానిక్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వెడ్మ బొజ్జును ఎమ్మెల్యేగా గెలిపించడమే అందుకు నిదర్శమన్నారు. వేల మంది కార్యకర్తల సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే చేతుల మీదుగా సన్మానించబడడం జిల్లాకు దక్కిన గౌరవంగా బావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల సికింద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన బూత్ కన్వీనర్‌ల సమావేశం విజయవంతం అయిందన్నారు. అగ్రనాయకత్వం సూచించిన విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు సమీర్, ఎస్‌కే అలీం, ఎం.మహేందర్, ఈ.సంతోష్, జి.వెంకన్న, అబ్దుల్లా పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు నిరోధించాలని వినతి

నవతెలంగాణ-లక్షెట్టిపేట

అక్రమ నిర్మాణాలు నిరోధించలని బహుజన రక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబరు 250 లావుని పట్టాలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డ్‌లోని 250 సర్వే నెంబరులో గల 9 గుంటలు లావుని పట్టా దళితులకు కేటాయించింది. అప్పటి నుంచి అక్కడ దళితులు నివాసం ఉంటున్నారు. కానీ ఇటీవల లక్షెట్టిపేట మున్సిపాలిటీ కావడంతో ధరలు విపరీతంగా పెరిగాయి. దీన్ని ఆసరాగా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేస్తూ పేదల ను మోసం చేస్తున్నారు. అట్టి భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లకు మున్సిపాలిటీ అధికారులు అనుమతులు మంజూరు చేశారని దళితులు వాపోయారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు



ఇవ్వకుండా చట్టా పరంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, రామిల్ల మురళి పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని జైనథ్ మండల నాయకులు లింగారెడ్డి కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. స్వార్థం కోసం పార్టీలు మారే వారి కంటే ప్రజలకు సేవ చేసే నాయకులకే ఆదరణ ఉంటుందన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అవిశ్రాంతంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 6న పార్టీ మహాసభను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, రోకండ్ల రమేష్, రమేష్ రెడ్డి, యాసం నర్సింగ్ రావు, ఊషన్న పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్‌ను శనివారం మాజీ మంత్రి జోగు రామన్న సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐక్యంగా ఉంటూ సంఘం అభ్యున్నతికి పాటు పడాలని సూచించారు. తాలూకా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. సంఘంలో ఐక్యతను మరింతగా పెంపొందించుకోవడానికి బాధ్యులు కృషి చేయాలని, ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాళ్ల విఠల్, కలాల శ్రీనివాస్, కోశాధికారి కైపెల్లి జైపాల్‌తో పాటు పలువురు మహిళా విభాగం నాయకురాళ్లు, గ్రామ, మండల కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్ భౌతిక కాయానికి మాజీ మంత్రి నివాళి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

మున్సిపల్ మేనేజర్ దివాకర్ భౌతిక కాయానికి మాజీ మంత్రి జోగు రామన్న సంతాపాన్ని తెలియజేశారు. శనివారం అంబికానగర్‌లో భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న దివాకర్ మరణం చెందడంతో దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు.

జాతీయ సదస్సులో పాల్గొన్న నిర్మల్ వైద్యులు

నవతెలంగాణ-నిర్మల్

కేరళ రాష్ట్రం కొచ్చిన్‌లో 61వ చిన్న పిల్లల వైద్య నిపుణుల జాతీయ సదస్సులో నిర్మల్ జిల్లా నుండి సీనియర్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.అప్పాల చక్రదారి, డా.రమేష్ పాల్గొన్నారు. ఈ నెల 25 నుండి 28 వరకు సదస్సు కొనసాగుతుంది. ఇందులో దేశ, విదేశాల నుండి దాదాపు 7,500 మంది చిన్న పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారు. చిన్న పిల్లలు, కౌమార దశలోని నవ యువతీ, యువకులకు వచ్చే అనేక వ్యాధుల గురించి సదస్సులో వివరించారు.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన డీసీసీ

నవతెలంగాణ-నిర్మల్



డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు శనివారం నూతన ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు పుష్పగుచ్ఛం అందించి మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించి, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని ఆకాంక్షించారు.

లెనిన్ శత వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఖానాపూర్

కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ లెనిన్ శతవర్ధంతిని ఘనంగా జరుపుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ అన్నారు. శనివారం ఖానాపూర్‌లో స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్మల్‌లోని పార్టీ కార్యాలయంలో వర్తమాన పరిస్థితులు లెనినిజం ప్రాధాన్యతపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొమ్మెన సురేష్, సీపీఐ(ఎం) ఖానాపూర్ ఏరియా కార్యదర్శి డాకూర్ తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు తొడసం శంభు, ఖానాపూర్ మండల కార్యదర్శి నాగెల్లి నర్సయ్య, మండల కమిటీ సభ్యులు సుంచుల నారాయణ పాల్గొన్నారు.



పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

పేదలను అన్ని విధాలుగా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టక్కుగూడా గ్రామానికి చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.1లక్ష, బూచిలింగం కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల 50 వేల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఆస్పత్రిలో ఆపద సమయంలో పేదలకు ఎలాంటి ఖర్చులు లేకుండా ముందస్తుగా ఆపరేషన్‌లు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా ఎల్ఓసీ ద్వారా రోగులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఘనంగా థామస్ అల్వా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఉట్నూర్

థామస్ అల్వా ఎడిసన్ జన్మదిన వేడుకలను శనివారం మండలంలోని ప్రయివేట్ ఎలక్ట్రీషన్, ప్లంబర్స్ వర్కర్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరై మాట్లాడుతూ బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిసన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు ఎలాంటి అప్రమత్తంగా ఉండి తమ తమ పనులను సక్రమంగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్‌కే అక్బర్ మండల ప్రధాన కార్యదర్శి బింగి రాజన్న, కార్యవర్గ సభ్యులు బింగి ఈశ్వర్, బాబర్, కలీం, గవాస్కర్, అంజత్, నర్సింలు, జమీల్, పోశెట్టి, శివ, రమణ, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలో ఖాందేవ్ జాతర సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం స్థానిక సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని అన్నారు. పోటీలు స్నేహ పూర్వక వాతావరణంలో కొన సాగించాలని అన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండ చూడాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌చార్జ్ చైర్మెన్ సురేష్ ఆడే, ఉపసర్పంచ్ మహేందర్, నాయకులు రాథోడ్ యశ్వంత్‌రావ్, దేవరావు లోకండే, హరిచంద్, మోహన్ రాథోడ్, చంద్రశేఖర్ లోకండే, మాజీ ఎంపీటీసీ రమేష్, కొర్రల మహేందర్, బిక్షపతి రాథోడ్, మనోజ్ జాదవ్, సుభాష్ రాథోడ్, సికిందర్ ఉన్నారు.

బదిలీపై వచ్చిన సీఐకి సన్మానం



నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలో బదిలీపై వచ్చిన సీఐ రహీమ్ పాషాకు మైనారిటీ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్‌లో శాలువాతో సన్మానించారు. శనివారం నిర్వహించే సందల్ (ఉర్సు)ఉత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. సన్మాన కార్యక్రమంలో బాబా నవాజ్ సయ్యద్, మొయినొద్దీన్ బాబా, మైనార్టీ నాయకులు కరీమ్‌ఖాన్, ఎంఐఎం ప్రెసిడెంట్ బాబా ఖాన్, యూసుఫ్‌ఖాన్, కోరైల మహేందర్, సయ్యద్ ఖాజా, షేక్ చోటు, సయ్యద్ సద్దాం, మైనార్టీ యూత్ సభ్యులు ఉన్నారు.

అయోధ్యకు పాదయాత్రగా వెళ్లిన యువకుడికి సన్మానం



నవతెలంగాణ-కుభీర్

అయోధ్యకు పాదయాత్రగా వెళ్లిన యువకుడికి శనివారం కుభీర్ గ్రామస్తులు సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన జాదవ్ నారాయణ భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడైన జాదవ్ మాదవ్ పటేల్ ఇటీవల అయోధ్యలో బాలరాముడు విగ్రహ ప్రతిష్టపన కొరకు కుభీర్ మండల కేంద్రం నుంచి అయోధ్య వరకు డిసెంబర్ 27న కలినడకతో అయోధ్య వరకు వెళ్లారు. శనివారం అయోధ్య నుంచి కుభీర్‌కు వచ్చిన సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ విఠలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి జాదవ్ మాధవ్‌రావు పటేల్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు విఠల్, విజయ్, కుమార్, అనిల్, వివేకానంద, బాబు నగలింగం, పుప్పాల పీరాజి, సూది రాజన్న, యువకులు, మహిళలు ఉన్నారు.

డీడబ్ల్యూఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల నిరసన

- సమ్మె నోటీస్ అందజేత



డీడబ్ల్యూఓ మిల్కాకు సమ్మె నోటీసును అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని శనివారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డీడబ్ల్యూఓ మిల్కాకు ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె సంబంధించిన సమ్మె నోటీసును అందజేశారు. ముందుగా డీడబ్ల్యూఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత మాట్లాడారు. ప్రతి నెల 14లోపు వేతనాలు వేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మె గ్రామీణ బంద్‌లో రాష్ట్రంలోని అంగన్‌వాడీల టీచర్లు హెల్పర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలని అన్నారు. 45వ ఐఎల్‌సీ సిఫారసుల ప్రకారం అంగన్‌వాడీ ఉద్యోగులను కార్మికులుగా గుర్తించాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు గ్రాట్యూటి ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా రూ.10వేలు పెన్షన్ చెల్లించాలని, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసనగా జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎఫ్టియూ, బీఆర్ఎస్‌టీయూ కార్మిక సంఘాలు వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్లు సంయుక్త కిషన్ మోర్చా, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ జాతీయ సమ్మెతో పాటు గ్రామీణబంద్‌లో భాగస్వాములు అవుతామని తెలియజేశారు. పారిశ్రామిక విధానాల చట్టం 1947 సెక్షన్ 22 సెక్షన్ ఒకటి అనుసరించి ఈ సమ్మె నోటీసు ఇస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.వెంకటమ్మ, జిల్లా కోశాధికారి పి. రత్నమాల, ఉపాధ్యక్షులు మధునిక, నాయకులు కవిత, పంచపూల, సుభద్ర, అనసూయ, ముక్తా, అనిత, ఆశమ్మ ఉజ్వల, సుభద్ర, కళావతి పార్వతి పాల్గొన్నారు.

నేడు టీఏజీఎస్ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలోని ఆయా ఆశ్రమ పాఠశాలలో టెన్త్ టాలెంట్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నదనం చేసేందుకు, విద్యార్థులలో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించేందుకు ఈ మాడల్ పరీక్షను నిర్వహిస్తున్నామన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి, అనునిత్యం పోరాడుతున్న టీఏజీఎస్ విద్యార్థులను చదువులోనూ ముందు ఉంచాలని ఆశయంతో ప్రాముఖ విద్యావేతలతో, ఉస్మానియా ప్రొఫెసర్‌లతో విద్య మేధావులతో ప్రశ్నపత్రం రూపొందించి ఈ పరీక్షను నిర్వహిస్తున్నామన్నారు. జనరల్ సైన్స్, బయోలోజికల్ సైన్స్, గణితం, సోసల్ స్టడీస్, ఇంగ్లీష్, తెలుగు 100 బిట్స్ రూపంలో ప్రశ్న పత్రం ఉంటుందని అన్నారు. ప్రతి ఆశ్రమ హైస్కూల్‌లలో సెంటర్ ఉంటుందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా, మండల పాఠశాల స్థాయిలో బహుమతులు ఇవ్వబడుతాయని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనత్మకతను వెలికితీయాలనే ఉద్యేశంతో నిర్వహిస్తున్న ఈ టాలెంట్ టెస్ట్ ను పదవ తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సంతోష్, సత్యనారాయణ, శేఖర్, భీంరావు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటాం..

- బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



నవతెలంగాణ-కుభీర్

అధైర్య పడొద్దు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి విఠల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముధోల్ నియోజక వర్గంలో ఉన్న అన్ని గ్రామాలాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరిగిందని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన ఓటమిని మరిచిపోయి రానున్న పార్లమెంట్ ఎన్నికలకు తెలంగాణ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామంలో విస్తృతంగా పర్యటించి, ప్రజలు వివరించేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. అదే విధంగా మండల నాయకులు ఎలాంటి అసత్య మాటలను నమ్మి మోసపోకుండా ఉండి తెలంగాణలో చేపట్టిన పథకాలు ప్రజలకు వివరించి, పార్లమెంట్ ఎన్నికలో బారీ మెజారిటీ వచ్చేలా చూడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 6గ్యారంటీలను ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. గ్రామంలోని ఏ కార్యకర్తకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకుడు కిరణ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అనిల్, మాజీ జెడ్పీటీసీ శంకర్ చవాన్, సర్పంచులు సంఘం అధ్యక్షుడు దత్తు గౌడ్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గ్రామ ఎస్‌సీ, మైనార్టీ, బీసీ సెల్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బలవన్మరణానికి పాల్పడిన భార్యాభర్తలు

- ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం
- పెళ్లైన కొన్ని నెలల్లోనే అనంతలోకాలకు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భార్యాభర్తలు బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన ఆదిలాబాద్ జిల్లా, గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత సంవత్సరం మే నెలలో కొల్హారికి చెందిన షేవాడే విజయ్‌కు కిన్వట్ తాలుకాలోని బుల్ల గ్రామానికి చెందిన పల్లవితో వివాహం అయింది. కొన్ని నెలల నుంచి పల్లవి ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంది. తల్లి ఇంటికెళ్లి శుక్రవారం మధ్యాహ్నం కొల్హారికి పల్లవిని తమ్ముడు కృష్ణ దింపి వెళ్లిపోయాడు. శుక్రవారం భార్య పల్లవి క్షణికావేశంలో పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించిగా, కుటుంబ సభ్యులు వెంటనే రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఇక భార్య మృతిని జీర్ణించుకోలేని భర్త విజయ్, అదే రోజు ఆదిలాబాద్ పట్టణంలోని విమల్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రిమ్స్‌కు తరలించారు. విజయ్ అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. భార్యభర్తలిద్దరూ ఒకే రోజు చనిపోవడంతో వారి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. భార్యాభర్తల బలవన్మరణాలకు కుటుంబ కలహాలు కారణం కావొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇరువురి కుటుంబ సభ్యుల ఫిర్యాదుల మేరకు గుడిహత్నూర్, వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

సీఎం రేవంత్‌రెడ్డి సభ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్, ఎస్పీ గౌస్ ఆలం పరిశీలించారు. ఇంద్రవెల్లిలో అమర వీరుల స్థూపం సభ ప్రాంగణం వద్ద అవసరమైన ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. నాగోబా దేవాలయంలో చేపట్టిన నిర్మాణపనులు వెంటనే పూర్తీ చేయాలనీ సూచించారు. ఇంద్రవెల్లి స్థూపం వద్ద సభ ప్రాంగణం, హెలిప్యాడ్‌కు అవసరమైన పనులను చేపట్టాలని అన్నారు. సీఎం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, ఐటీడీఏ ఈఈ భీంరావ్, రెవిన్యూ, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే చెకుముకి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ నరేష్ అన్నారు. శనివారం చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని 9 ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు మీడియంలో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్‌లో పోటీ పరీక్షలపై భయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఎ.కిషన్ గుప్తా, వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కోసమే న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు బోథ్ జడ్జి బి.హుస్సేన్ తెలిపారు. శనివారం మండలంలోని భూతాయి(బి) గ్రామస్తులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సంద్భంగా బోథ్ జడ్జి బి.హుస్సేన్ మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని, హక్కులతో పాటు బాధ్యతలను విధిగా నెరవేర్చాలని అన్నారు. బాలకార్మిక నిర్మూలన, విద్య హక్కు చట్టం, లైంగిక వేధింపులు, మోటారు వెహికిల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాలు కోర్టు పరిధిలో జరిగే విషయాలు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. భ్రూణహత్యలు చేయరాదని, బాలలను కార్మికులుగా మార్చి శ్రమ దోపిడీకి పాల్పడొద్దని అన్నారు. గర్భస్థ శిశువు పిండ నిర్ధారణకు పూనుకుంటే, మానవ అక్రమ రవాణా చేస్తే, కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం, గిరిజనుల హక్కులు, ఆస్తి హక్కు, జాతీయ ఆహార భద్రత చట్టంపై న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జ్ఞానేశ్వర్, ఉపసర్పంచ్ సంతోష్, ఎక్సైజ్ సీఐ రాజమౌళి, న్యాయవాదులు, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని అలవర్చుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ప్రణీత అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని గజిటెడ్ నెంబర్1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి పరీక్షకు సంబంధించిన పత్రం విడుదల చేశారు. అనంతరం పరీక్ష నిర్వహిస్తున్న తీరుని పరిశీలించి, విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రణీత మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని అలవర్చుకొని మూఢనమ్మకాలు తొలగించుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అందుకు ఈ పరీక్ష దోహదపడుతుందని ఇలాంటి పరీక్షలు విద్యార్థుల సద్వినియోగం చేసుకుని మూఢనమ్మకాలు లేకుండా ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బెదోడ్కర్ సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి కత్తి శ్రీధర్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలాదేవి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, యాదగిరి, సుకుమార్, రామారావు, పొచ్చారెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలోని గ్రంథాలయాల బడ్జెట్ ప్రణాళిక సిద్ధం

నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో గ్రంథాలయాలను సందర్శించే పాఠకుల సౌకర్యార్థం బడ్జెట్ అంచనాలను, ప్రణాళికలను సిద్ధం చేసినట్టు జిల్లా గ్రంథాలయాల ఇన్‌చార్జి సెక్రటరీ లక్ష్మి స్వరాజ్యం వెల్లడించారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధ్యక్షతన తన ఛాంబర్‌లో జిల్లా గ్రంథాలయాల బడ్జెట్ అంచనాలపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా గ్రంథాలయాల బడ్జెట్ అంచనాలను ఆమె చదివి వినిపించారు. 2024-25 సంత్సరానికి సంబంధించిన వ్యయాలతో కూడిన బడ్జెట్ పరిశీలన, ఆమోద నిమిత్తం కమిటీ సమావేశమై కంప్యూటర్, లైబ్రరీ బుక్స్, జిల్లాలో గ్రంథాలయాల మెయింటెనెన్స్ సెమినార్లు తదితర అంచనాలతో కూడిన రూ.1 కోటి 28 లక్షల 45 వేల 700 బడ్జెట్‌ను కమిటీ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఈ కమిటీలో డీఎల్‌పీఓ రమేష్, డీపీఆర్ఓ తిరుమల, విద్యా శాఖ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

జిల్లా ట్రెజరీ అధికారిని కలిసిన పెన్షనర్స్

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

జిల్లా ట్రెజరీ అధికారిణి హారికను జిల్లా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అసోసియేషన్ క్యాలెండర్, డైరీని అందజేశారు. అనంతరం వారి సమస్యలను పరిష్కరించాలని ఆమెను కోరగా దీనికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ట్రెజరీ అధికారిని కలిసిన వారిలో జిల్లా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు డాక్టర్ సురేశ్‌చంద్ర, జిల్లా అధ్యక్షులు ఎస్.శశికాంత్, గౌరవ అధ్యక్షులు ఎస్.దయాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గంగాధర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

గాడెమార్గ్ గ్రామంలో టీకాలపై అవగాహన

నవతెలంగాణ-వాంకిడి



మండలంలోని గాడెమార్గ్ గ్రామంలో శనివారం టీకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గర్భిణీ, బాలింతలు, పిల్లల తల్లులకు టీకాల ఆవశ్యకత గురించి తెలియజేశారు. గర్భిణులు ప్రతినెల ప్రభుత్వ ఆస్పత్రిలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు కాన్పులు కూడా చేయించుకోవాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ తెలిపారు. అనంతరం గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి పిల్లలు, స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శాంత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అదుపులో దుప్పిని హతమార్చిన నిందితులు

నవతెలంగాణ-సిర్పూర్(టీ)

దుప్పిని హతమార్చిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం చీలపెల్లి బీట్ పరిధిలో సిబ్బంది గస్తీలు చేస్తున్న అనుమానస్పందంగా ఓ వ్యక్తి సిబ్బందిని చూసి పారిపోయాడు. అక్కడే సంచిని వదిలివేయడంతో వాటిని పరిశీలించగా అందులో మాంసం ఉందన్నారు. అది దుప్పి మాంసమని గుర్తించడం జరిగిందన్నారు. దీంతో పారిపోతున్న వ్యక్తిని పట్టుకొని విచారించగా మరో ఇద్దరి పేర్లు చెప్పాడు. పట్టుబడిన ముగ్గురిని మరింత సమాచారం కోసం విచారించడానికి ఎఫ్‌బీఓ వద్దకు తీసుకెళ్లినట్టు తెలిపారు. గతంలో వన్యప్రాణులు, అటవీ సంరక్షణ అవగాహన సదస్సులు నిర్వహించిన ప్రజల్లో ఎలాంటి మార్పు రాకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రజలు అవగాహన కల్పించుకొని అటవీలో నివసించే జీవరాశులకు హాని కలిగించవద్దన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫిబ్రవరి 16 సమ్మె నోటీసు డీడబ్ల్యూఓకు అందజేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి సమ్మె నోటీసును జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారిణి సావిత్రికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.త్రివేణి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొంటారని తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు చేయాలన్నారు. కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, పదవీ విరమణ చెందిన వారికి రూ.10000 కనీస పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులతో కలిసి నడవనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వనిత, ధనలక్ష్మి, రాజమణి, చంద్రకళ, లక్ష్మీ, జయ, సువర్ణ, మంజుల, కుమారి పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహమందిస్తాం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

క్రీడాకారులకు తమవంతు ప్రోత్సాహం అందిస్తామని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు లెండుగురే శ్యాంరావు, కార్యనిర్వాహక కార్యదర్శి అర్షద్ హుస్సేన్ అన్నారు. కోయవాగు గ్రామంలో నిర్వహించిన గోల్డెన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ శనివారం నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులను వారు ముఖ్య అతిథులుగా హాజరై అందించారు. ఈ టోర్నమెంట్‌లో 16 జట్లు తలపడగా కోయవాగుకు చెందిన రెండు జట్లు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచాయి. జమీర్ జట్టు మొదటి బహుమతి, ఫసీ జట్టు రెండవ బహుమతి సాధించారు. మొదటి బహుమతి రూ. 30 వేలు, రెండవ బహుమతి రూ. 15 వేలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఆటలు దేహదారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. యువకులు వ్యాసనాలకు అలవాటు పడి వారి ఆరోగ్యాన్ని పాడుచేసుకోకుండా చదువుతో పాటు ఆటలను వైపు దృష్టిని సారించాలని సూచించారు. ఉత్సాహవంతులైన ఆటగాళ్లకు రాష్ట్ర స్థాయిలో కోచింగ్ ఇప్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, బీఎస్పీ నాయకులు రహేమాన్, ఇక్బాల్, లెండుగురే గోపి, పులజలే మారుతి, ఎల్లందుల ప్రణయ్, యువకులు పాల్గొన్నారు.

రేపు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఈనెల 29న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ రత్నమాల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సభ్యులతో పాటు జిల్లా అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని సూచించారు.

ఇంటింటికి తిరిగి ఈ-కేవైసీ

నవతెలంగాణ-కౌటాల

చౌకధరల బియ్యం సేకరణ కోసం లబ్ధిదారులను ప్రభుత్వం రేషన్ డీలర్ల వద్ద ఈ-కేవైసీ చేసుకోవాలని ఆదేశించింది. దీంతో సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఈ-కేవైసీ చేశారు. లబ్ధిదారులు ఈ-కేవైసీ కోసం డీలర్ల వద్దకు వెళ్లి క్యూలైన్‌లో బారులు పడకుండా ఇంటికి వచ్చి ఈ-కేవైసీ చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

బాధితులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వివిధ సంఘటనలలో ప్రాణాలు కోల్పోయిన అంకుసాపూర్‌కు చెందిన దళిత కుటుంబీకుడు పోల్కర్ సుధాకర్, గాయపడి జీవచ్ఛవంల మారిన రెబ్బెన మండలం ఎడవెల్లికి చెందిన రోడ్డ ఉదయ్ కిరణ్‌కు న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అంక్సాపూర్‌కు చెందిన సుధాకర్ మరణించి ఆరు నెలలు అవుతుందని, అలాగే ఉదయ్ కిరణ్ గాయపడి కాళు చేతులు పని చేయక జీవచ్ఛవంలో బతుకుతున్నాడని తెలిపారు. బాదిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రేగుంట కేశవ్ రామ్, మహోల్కర్ అశోక్, సిడాం అర్జు మాస్టర్, భానోత్ గోపాల్ నాయక్, పి.వెంకట్, ముల్కల సుభాష్, గంగుబాయి, బాధిత కుటుంబ సభ్యులు సుజాత, రేగుంట యశోద, రోడ్డ అంకు పాల్గొన్నారు.

పోడు భూముల పరిశీలన

నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని తుంగెడ గ్రామంలో పోడు భూములను సాగుచేస్తున్న రైతుల భూములను శనివారం కుమురం భీం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ పరిశీలించారు. 1994 నుండి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 200 ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చి పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి నుండి భూములను తొలగించి రైతులను వ్యవసాయం చేయకుండా అడ్డుకుందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ రమేష్, మాజీ సర్పంచ్ గంటుమేర, పూదారి హరీష్, దుర్గం మహేష్, డోంగ్రి తిరుపతి, డాక్టర్ మల్లయ్య, మోర్లె తులసీరాం, బామిని మహేష్, రైతులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు

- కలెక్టర్ బోర్కడే హేమంత్



అట్రాసిటి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం ఎస్పీ సురేష్ కుమార్‌తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసుల పురోగతిపై త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 2023 సంవత్సరంలో జిల్లాలోని కాగజ్‌నగర్ పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో 14 కేసులు, ఆసిఫాబాద్ పోలీస్ డివిజన్ పరిధిలో 10 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసులపై విచారణను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. అధికారులు రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా విచారణ చేపట్టాలని, ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చూస్తామన్నారు. భూ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను కమిటీ సభ్యులు బాధితులతో వచ్చి నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం ఎస్సీ, ఎస్టీ 400 మంది బాధితులకు రూ.2 కోట్ల 33 లక్షల 38,750 పరిహారం కింద అందించామని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు వెంకటరమణ, కరుణాకర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సావిత్రి, మానిటరింగ్ కమిటీ సభ్యులు కేశవరావు, అశోక్, సిడాం అర్జు, గోపాల్, గణేష్, గంగుబాయి, వెంకటి, సుభాష్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీవీటీజీ తెగల ఆధార్ నమోదు వంద శాతం పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-కెరమెరి

ఆదివాసీ తెగలకు సంబంధించిన ఆధార్ నమోదును వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివాసీ తెగల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఆధార్ నమోదులో ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ నెల31లోపు పీవీటీజీ తెగల ఆధార్ నమోదును పూర్తి చేయాలని సూచించారు. రోజుకు ఎంతమంది ఆధార్ నమోదు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(జన్‌మన్) పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ప్రారంభించిన ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే పీవీటీజీ తెగలు ఆధార్ నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. నమోదు కోసం వచ్చే ప్రజలకు, తాగు నీరు, పిల్లలకు బిస్కెట్లు అందజేయాలని ఎంపీడీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్, పంచాయతీ కార్యదర్శి భీమయ్య, కరోబారి గడ్డల వెంకటేశ్వర్లు, అగర్వాడ పంచాయతీ కార్యదర్శి సతీష్ రావు పాల్గొన్నారు.



ఆధార్ వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రావు



జెండాను ఆవిష్కరిస్తున్న మల్రాజ్ శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) 21వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శనివారం బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్‌పీతో పాటు ఖైరిగూడ ఓపెన్‌కాస్ట్, ఏరియా వర్క్‌షాప్, గోలేటిలోని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కార్యాలయంలో, మాదారం యూనియన్ కార్యాలయంలో, బెల్లంపల్లి యూనియన్ కార్యాలయాల వద్ద టీబీజీకేఎస్ యూనియన్ జెండాను ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. గోలేటి సీహెచ్‌పీ, టీబీజీకేఎస్ కార్యాలయంలో బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు జెండాను ఆవిష్కరించారు. ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో ఫిట్ కార్యదర్శి కార్నాదం వెంకటేశం, ఏరియా ఆస్పత్రి వద్ద సెంట్రల్ కమిటీ నాయకులు డిల్లీ రాజలింగు, ఏరియా వర్క్‌షాప్‌లో ఫిట్ కార్యదర్శి రాజేశం, మాదారం యూనియన్ కార్యాలయం వద్ద సివిల్ ఫిట్ కార్యదర్శి గుజ్జ రమేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ 2003, జనవరి 27న టీబీజీకేఎస్ ఆవిర్భవించి సింగరేణి ఉద్యోగులకు 21 సంవత్సరాలుగా ఎనలేని హక్కులను సాధించిపెట్టిందన్నారు. కారుణ్య నియామకాల ద్వారా తండ్రుల ఉద్యోగం కొడుకులకు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత జాతీయ సంఘాలు పోగొట్టిన కారుణ్య నియామకాలను తీసుకొచ్చిన ఘనత తమ యూనియన్‌కే దక్కుతుందన్నారు. పీఎంఈకి వెళ్తే ఉచిత మాస్టరు, ఉచిత విద్యుత్, సకల జనుల సమ్మె వేతనం, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్య సౌకర్యం లాంటి ఎన్నో హక్కులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. గత నెలలో సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో కేసీఆర్ నిర్ణయం మేరకు పోటీల నుండి తప్పుకోవడం జరిగిందని, అయినప్పటికీ కూడా కార్మికులకు ఎళ్లవేళల అందుబాటులో ఉండి వారి న్యాయమైన హక్కుల కోసం పోరాడుతూ కొత్త హక్కులను సాధించడం కోసం తమవంతు పాత్ర పోషిస్తామని కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు దరావత్ మంగీలాల్, ఏరియా నాయకులు గజ్జెల్లి చంద్రశేఖర్, మాన్కు సమ్మయ్య, అలవేని సంపత్, గెల్లి రాజలింగు, మారిన వెంకటేశ్, మాజీ వైస్ ప్రెసిడెంట్ నలగొండ సదాశివ్, కోయిలాల రవీందర్, ఫిట్ కార్యదర్శులు కార్నాదం వెంకటేశ్, మెరుగు రమేష్, ఎస్ రాజేశం, అనుముల సత్యనారాయణ, గుజ్జ శ్రీనివాస్, నాయకులు కాయిత స్వామి, ఓరం కిరణ్, ఆర్ శ్రీనివాస్, మురళీకృష్ణ, పి.శ్రీనివాస్, రమేష్, పాలిగామ రవి, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, అనురాధ పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి : సీనియర్ సివిల్ జడ్జి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

యువత సన్మార్గంలో నడిచి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని తాత్కాలిక కోపాలకు గురై జైల్ల పాలు కాకూడదని సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో యువత పునరుద్ధరణ ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గం అనుసరించకూడదన్నారు. క్షణికావేశంలో చేసిన చిన్న తప్పు జీవితంలో ఎన్నో కోల్పోవడానికి కారణం అవుతుందన్నారు. వ్యక్తి తనపై తాను నిగ్రహం సాధించాలంటే ప్రతి రోజు యోగ చేయాలన్నారు. దీనివల్ల పనిపై శ్రద్ధ పెరగడంతో పాటు, తప్పు చేసే అవకాశాలు తగ్గుతాయన్నారు. ఖైదీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి మనిషి జీవితంలో తప్పు చేయడం సర్వసాధారణమని, దానిని చేయడానికి వచ్చిన పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. జైలు జీవితం ఖైదీలో పరివర్తన తీసుకురావాలని తెలిపారు. అనంతరం జైలు పరిసరాలు, భోజనశాల పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారి ప్రేమ్ కుమార్, లీగల్ అసిస్టెంట్ అంజనీదేవి, అడ్వకేట్లు అమృతపాల్ కౌర్, నరహరి, చరణ్ తేజ, ధీరజ్, ఆకాష్, లీగల్ వాలంటీర్ జయరాజ్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.



ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్

సమాచారం ఇవ్వకుండానే సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మెన్ కోనేరు కృష్ణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

గ్రామాల్లో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే మండల సర్వసభ్య సమావేశం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహించడం కాగజ్‌నగర్ మండలంలో పరిపాటిగా మారింది. దీనిపై పలువురు పాలకవర్గ సభ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ చీపురు శెట్టి శంకరయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ ఇన్‌చార్జి చైర్మెన్ కోనేరు కృష్ణారావు హాజరయ్యారు. గడిచిన ఐదేళ్ల కాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషి ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమైందన్నారు. సర్పంచ్ పదవీ కాలం ముగిసినా బిల్లులను అధికారులు ఇప్పించనున్నందున ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. మూడునెలలకోసారి నిర్వహిస్తున్న మండల సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు అవడంతో సమస్యలెలా పరిష్కారమవుతాయని సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తమకున్న కొద్ది కాలంలో కూడా తమ సమస్యలను తెలియజేడానికి సమావేశానికి వస్తే అధికారు లేరన్నారు. మరి కొద్ది రోజుల్లో పదవీ కాలం ముగియనున్నందున మండలంలోని సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తవ్వారు వదిలేశారు



నవతెలంగాణ-సిర్పూర్(టీ)

మండల కేంద్రంలోని బస్టాండు నుండి రైల్వేస్టేషన్ మార్గమధ్యలో రోడ్డును 300 మీటర్ల రోడ్డుకు 15 రోజుల క్రితం తవ్వారు. కానీ దానిని పక్కా రోడ్డు వేయడంలో అధికారులు మరిచిపోయారు. ఇదిలా ఉంటే రెండు సంవత్సరాల క్రితం బస్టాండు నుండి రైల్వేస్టేషన్ వరకు వెయ్యి మీటర్ల రోడ్డును నిర్మించాలని అధికారులు గతంలో జీఓ జారీ చేశారు. కానీ కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు కేవలం 400 మీటర్లు మాత్రమే సిమెంటు రోడ్డు వేశారు. మిగతా 600 మీటర్ల రోడ్డును తమకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో రోడ్డును వేయించుకున్నారు. ప్రస్తుతం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నుండి ఇడెన్ గార్డెన్ ప్రయివేటు పాఠశాల వరకు రోడ్డును తవ్వారు. ఈ రోడ్డు నుండి మహారాష్ట్రకు భారీ వాహనాలు, పత్తి వాహనాలు, ఆటోలు, పాఠశాల విద్యార్థులు కాలినడకన చుట్టుప్రక్కల గ్రామాల నుండి నడుచుకుంటూ వస్తుంటారు. రోడ్డు ఈ విధంగా ఉండడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బాటసారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి తవ్విన రోడ్డును పూర్తిచేయాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కౌటాల

మరమ్మత్తుల పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ముత్తంపేట్ ఫీడర్‌కు సంబంధించిన 11 కేవీ పనుల మరమ్మత్తుల కారణంగా ముత్తంపేట్, శిర్షా, కుంబారి, పార్డీ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ 2024-25 వార్షిక బడ్జెట్ రూపకల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని, పాఠకుల కోరిన పత్రికలు, పుస్తకాలు, పోటీ పరీక్షలకు అవసరయ్యే పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. సౌకర్యాలు కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల నుండి వసూలైన గ్రామపంచాయతీ గ్రంథాలయసెస్సు సమర్పించాలన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల నిర్వహణ, జీతభత్యాలు, పారిశుధ్యం, విద్యుత్ చార్జీలు, పుస్తకాలు, దినపత్రికలో కొనుగోలు, చెల్లింపులపై వాస్తవిక బడ్జెట్‌లో రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మునీశ్వరరావు, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న అధ్యాపకుడికి సన్మానం



నవతెలంగాణ-వాంకిడి

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ అధ్యాపకుడిగా చంద్రయ్య అవార్డు అందుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవార్డు పొందిన అధ్యాపకుడిని కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు జ్ఞాపికను బహూకరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

పాఠశాలలకు ఒకే సమయం ఉండాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

పాఠశాలలకు ఒకే సమయ నియమావళి ఉండాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి అన్నారు. శనివారం మండలంలోని వివిధ గురుకుల, కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం స్టిక్కర్, క్యాలెండర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని పాఠశాలల సమయ వేళలు ఒకే విధంగా ఉండాలని, అందులో భాగంగా బీసీ గురుకుల పాఠశాల సమయంలో మార్పు చేయాలని కోరారు. కేజీబీవీ, గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంస్కృతిక కమిటీ కన్వీనర్ సుందిళ్ల రమేష్, అకాడమిక్ కమిటీ కన్వీనర్ లావణ్య, మండల బాధ్యులు ఆనంద్, సోనీ లాల్, రమాదేవి, హారిక, స్వాతి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

నేడు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చ

నవతెలంగాణ- జైపూర్

సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి దుస్సా భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి పవర్ ప్లాంట్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్లాంట్ సమీపంలో గల ఫంక్షన్ హాల్లో చర్చ సమావేశం ఉంటుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ ఎంకేఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఏటికే ఎంఎస్- బీఎంఎస్ కార్యవర్గ సభ్యులు పులి రాజు రెడ్డి, బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మెడిశెట్టి కమలాకర్ హాజరవుతున్నట్లు తెలిపారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం ప్రధాన ఏజెండాగా ఏర్పాటు చేస్తున్న ఈ చర్చ సమావేశంలో కాంట్రాక్టు కార్మికులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఎలక్ట్రీషన్ దినోత్సవం

నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి ప్రయివేట్ ఎలక్ట్రీషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి నివాళ్లు అర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ చేసుకునేందుకు కారణం థామస్ ఆల్వా ఎడిసన్ విశేష కృషి అని తెలిపారు. థామస్ ఆల్వా ఎడిషన్ బల్బుని కనిపెట్టిన రోజును జనవరి 27న ఎలక్ట్రీషన్ దినోత్సవంగా పరిగణిస్తూ ఎలక్ట్రీషన్లు అంతా పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. ఎలక్ట్రీషన్స్ అందరం ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ అజీజుర్ రహ్మాన్, సెక్రటరీ పిల్లి మల్లేష్, కోశాధికారి మడ్డి వేణుగోపాల్, కుమార్, వై సురేష్, కే వాసు, ఎండి మొయినూర్ రెహమాన్, జి శేఖర్, రవీందర్, మధుకర్, అనిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల పక్క భవనం కలేనా..?

- దశాబ్దికాలంగా తాత్కాలి రేకుల షెడ్డులో నిర్వహణ
- అరకొర వసతుల మధ్య చదువుకుంటున్న విద్యార్థులు
- కొత్త ప్రభుత్వంలో విద్యార్థుల కల నెరవేరునా..?

నవతెలంగాణ-దండేపల్లి

విద్యార్థులకు సొంత కాలేజీ భవనం కలగానే మిగిలిపోయింది. దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల దశాబ్ద కాలంగా రేకుల షెడ్డులో కొనసాగుతోంది. కళాశాల సమస్యలపై పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఫలితంగా విద్యార్థులు అరకొర వసతుల మధ్య చదువుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. 2004లో ఏర్పాటైన కళాశాల దండేపల్లి మండలంతో పాటు సమీప జన్నారం మండల గ్రామాలకు చెందిన విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకుంటున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం రెండో సంవత్సరం విద్యార్థులకు కలిపి సుమారు 220 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కళాశాల పక్కా భవనం లేక కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు ప్రయివేట్ కాలేజీల బాటపడుతున్నారు. దీంతో పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందేల కనిపించడం లేదు.

దశాబ్ది కాలంగా రేకుల షెడ్డులోని నిర్వహణ


రేకుల షెడ్డులో కొనసాగుతున్న కళాశాల

ప్రభుత్వ కళాశాలకు పక్క భవనం నిర్మించడానికి స్థలం లేకపోవడంతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థలంలో రేకుల షెడ్డు నిర్మించి క్లాసులు నిర్వహిస్తున్నారు. అన్ని గ్రూపులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో చెట్ల కింద తరగతులు కొనసాగుతున్నారు. పాఠశాల నిర్వహణకే తమకు స్థలం లేదని కళాశాల నిర్వహణతో పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల సిబ్బంది సైతం వారిని పక్క భవనం నిర్మించుకోవాలని చెబుతున్నారు.

కళాశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తి స్థాయిలో ఉన్న విద్యార్థులకు కనీస వసతులు కూడా లేవు దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు, నాయకులు స్పందించి త్వరగా పక్కా భవనం నిర్మించేల చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

వివాదంలో కళాశాల భవనం.

కళాశాల ఏర్పాటైన సంవత్సరంలో మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి రెండు ఎకరాల స్థలాన్ని విరాళంగా కేటాయించగా అందులో పూర్తిస్థాయిలో కళాశాల భవనాన్ని నిర్మించారు. కాని కళాశాల భవనం పూర్తయ్యాక సదురు వ్యక్తి కళాశాలకు తమ బంధువుల స్మారకార్థం పేరు పెట్టాలని కోరడంతో అధికారులు నిరాకరించారు. దీంతో ఆ వ్యక్తి కోర్టును ఆశ్రయించగా ఇప్పటికీ ఆ కేసు పెండింగ్ లోనే ఉంది. దీంతో కళాశాల భవనం సైతం నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంది.

కళాశాల సమస్యలపై పట్టింపు లేని తనం

పక్క భవనం నిర్మించాలని అటు విద్యార్థి సంఘాలు ఇటు విద్యార్థులు తమ గోడు విన్నవించుకున్న పట్టించుకునే వారే కరవయ్యారు. చాలా సందర్భాల్లో అధికారులకు నాయకులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది. ఉన్నతాధికారులు నాయకులు స్పందించి ఈ ప్రభుత్వంలోనైనా తమ కళాశాల పక్కా భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇబ్బందికర వాతావరణంలో చదువుకుంటున్నాం

కట్ట స్రవంతి, మొదటి సంవత్సరం విద్యార్థిని.



రేకుల షెడ్డులో చదువుకోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది. వర్షాకాలం వచ్చిందంటే క్లాసులన్నీ నీళ్లతో నిండిపోతున్నాయి. ఎండాకాలం కాస్త ఎండ ఉన్న వేడికి భరించలేకపోతున్నాం. కనీస వసతులు కూడా లేవు మాకు పక్క భవనాన్ని నిర్మించాలి. సరిపడా క్లాస్ రూంలు లేక చెట్ల కింద చదువుకుంటున్నాం. స్థానిక నాయకులు చొరవ తీసుకుని భావన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకునెల ఉన్నతాధికారులుపై ఒత్తిడి తీసుకురావాలి.

మాకు ప్రయివేట్‌లో చదువుకునే స్తోమత లేదు

మారినేని వెంకటేష్ సికండ్ ఇయర్ విద్యార్థి



నేను మండలంలోని తాళ్లపేట పంచాయతీ పరిధిలోని మారుమూల కుంటల గూడ కట్ట గిరిజన గ్రామానికి చెందిన విద్యార్థిని. రోజు కళాశాలకు వస్తున్నాను. మాకు ప్రయివేట్ కళాశాలల్లో చదువుకునే స్తోమత లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాకు కనీస వసతులు కూడా లేవు. చదువుకునేందుకు చాలా ఇబ్బందిగా ఉంది. లైబ్రరీ ప్రయోగశాల మాకు ఏవి కూడా అందుబాటులో లేవు. అరకొర వసతులతో చదువుకుంటున్నాం ఉన్నతాధికారులు స్పందించి మాకు పక్కా భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.

విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు

కళాశాల ప్రినసిపాల్ శోభ



కళాశాల పక్కా భవనం లేక అటు విద్యార్థులు ఇటు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవు. ప్రస్తుత రేకుల షెడ్డులో కూడా సరిపడా తరగతి గదులు లేవు. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కళాశాలకు స్థలం కేటాయించి పక్క భవనం నిర్మించాలి.

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-తాండూర్

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య పూత దశలో ఉన్న మామిడి పంటలో సంరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారి సుప్రజ తెలిపారు. శనివారం మండలంలోని మామిడి రైతుల తోటలను సందర్శించారు. రైతులకు పలు సూచనలు చేశారు. మామిడిలో నల్లి తీవ్రత వల్ల వాతావరణ మార్పుల వల్ల పిందెలు రావడం జరుగుతుందన్నారు. నివారణకు గాను ప్రొపినోపాస్ తోపాటు పొటాషియం కలిగిన యూరియాను పిచికారి చేయడం వల్ల పూతరాలే సమస్యను అధికమించవచ్చునని తెలిపారు మామిడిలో వచ్చే ప్రతి పూలగుత్తిలిలో 4 వేల నుండి 6 వేల పూలు ఉంటాయని తెలిపారు . పరపరాగ సంపర్గం చర్య కోసం మామిడి చెట్టు 95 శాతం మగ పూలనే కలిగి ఉంటుందని తెలిపారు. గుత్తిలో 1-3 పూలు మాత్రమే కాయలుగా వృద్ధి చెందుతాయన్నారు. మగపూలు రాలిన రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. వాతావరణ పరిస్థితులు నీటి పోషక యాజమాన్య పురుగులు, తెగుళ్ళ బెడద, హార్మోన్ల లోపాల వల్ల పూత రాలే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పిందలు ఏర్పడే సమయంలో నీటి తడులివ్వాలని తెలిపారు. బటాని గింజ సైజు పిందె లేర్పడే దశ నుంచి చెట్లకు 15 రోజుల వ్యవధిలో వారానికి ఒకసారి నీటి తడులు ఇవ్వాలని తెలిపారు. హార్మోన్ల లోపం ఉన్న తోటల్లో పూత పిందె రాలు తాయి. దీనికి నాఫన్ అసిటిక్ యాసిడ్(ప్లానొవక్స్), ఉద్యానవన శాఖ అధికారుల సలహా మేరకు పిచికారి చేయాలని తెలిపారు.

ఓరియంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలపై సమావేశం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వాహనపై శనివారం ఆదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమీషనర్, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దేవాపూర్ ఓరియంట్ కంపెనీకి సంబంధించి ప్రధాన ఐదు యూనియన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఓరియంట్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉద్యోగుల 270 మంది ఓటర్ లిస్టును యూనియన్లకు అందించారు. 10 రోజుల్లో ఓటర్ లిస్టుపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు అందించాలని యూనియన్లకు సూచించారు. ఓరియంట్ కంపెనికి సంబంధించి మొత్తం పది యూనియన్లు ఉండగా పోటీలో ఉండే ఐదు యూనియన్లు సమావేశంలో పాల్గొన్నాయి. ఇప్పటి వరకు రెండు సమావేశాల్లో అన్ని అంశాలు చర్చించి శనివారం నిర్వహించిన మూడో సమావేశంలో ఓటర్ లిస్టు జాబితాను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా యూనియన్ల నాయకులు ఏనుగు తిరుపతిరెడ్డి, సత్యపాల్‌రావు. సతీశ్‌రెడ్డి, భీంరావు, సూరు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-మందమర్రి



ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్‌ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మందమర్రి ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం ఎన్నికలలో పట్టణ వైద్యుల సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన శ్రీనివాస్‌ను కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా సన్మారించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్, ఎండీ ఇసాక్, కొలిపాక సదానందం, ఎండీ జావిద్ ఖాన్, శ్రీకాంత్, రవి, మహేందర్ పాల్గొన్నారు.

షెట్‌పల్లిలో ఉచిత వైద్య పరీక్షలు

- 302 మందిని పరీక్షించిన వైద్యులు



నవతెలంగాణ-జైపూర్

మండలం షట్‌పల్లిలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో కరీంనగర్‌కు చెందిన ప్రతిమ ఆస్పత్రి వైద్యులు రోగులను పరీక్షించారు. సర్పంచ్ మేడి రవి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 32 మందిని పరీక్షించారు. ఇందులో బీపీ షుగర్ ఇతరత్రా వ్యాధిగ్రస్తులుగా గుర్తించిన 72 మందిని వైద్యం కోసం రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతిమ ఆస్పత్రి అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్ పర్యవేక్షణలో ఆప్తలాజి వైద్యులు రోష్మా, గైనకాలజిస్ట్ దీప్, జనరల్ సర్జన్ ఆశిష్ రాజ్, జనరల్ ఫిజిషియన్ అక్షయ్‌రెడ్డి, అర్థో ఫి జిషియన్ రోహిత్‌తో పాటు నాగరాజు, శ్రీకాంత్, సదానందం పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం పాల్గొన్న వైద్యులు సిబ్బందికి స్థానిక సర్పంచ్ మేడి రవి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రతిమ ఆస్పత్రి యాజమాన్యం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

29న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి



నవతెలంగాణ-నస్పూర్

తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జనవరి 29వ తేదీ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి కోరారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో చలో కలెక్టరేట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల శిథిలావస్థలో ఉందని, నూతన ఐటీఐ కళాశాల నిర్మించాలని కోరారు. సంక్షేమ హాస్టల్లలో విద్యార్థుల సమస్యలను అధికారులు పరిష్కరించడం లేదని, మరొక పక్క ప్రభుత్వం విద్యను బలపేతం చేస్తామని మాట్లాడడం సిగ్గుచేటని, విద్య వ్యవస్థ పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి హాస్టల్ పరిస్థితి చూస్తే అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలని సందర్శించడం వల్ల అనేక విద్యారంగ సమస్యలు కనిపించడం జరిగిందని, మంచిర్యాల జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లిలో పీజీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. చెన్నూరులో ఎస్సీ గర్ల్స్ అండ్ బాయ్స్ కాలేజ్ హాస్టల్, ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలని, శిధిలవస్థలో ఉన్న లక్షిట్టిపేట, దండపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను నూతనంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్స్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలో తొలగించిన స్కావెంజర్లను తిరిగి వీధిల్లోకి తీసుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని ఈ సమస్యలన్నీ పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఈదూనూరి అభినవ్, నాయకులు రామ్ చరణ్, వంశీ, కృష్ణ, మురళి, మహేష్, రవి, కిరణ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

1997-98 శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం స్థానిక శ్రీనివాస్ గార్డెన్‌లో కలుసుకున్నారు. 25 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని చదువుకున్న రోజులు నాటి జ్ఞాపకాలను గడిపిన మధురస్మృతులను తెలిసి తెలియని వయసులో చేసే అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల్లో మునిగితేలారు.

టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కాసిపేట : మందమర్రి ఏరియాలోని కాసిపేట-1, కాసిపేట-2- ఇంక్లైన్ గనులపై టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాసిపేట-1వ గనిపై టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి వొడ్నాల రాజన్న, సహాయ కార్యదర్శి బైరి శంకర్, శ్రీనివాస్, రమేశ్, కాసిపేట-2 గనిపై ప్రతాప్, సారంగపాణి, గుమాస తిరుపతి, మాస్క రమేశ్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి మద్దతు ఇవ్వడం హర్షనీయం



నవతెలంగాణ-జన్నారం

చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని బీసీ సంక్షేమ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య జిల్లా నాయకులు కడారుల నర్సయ్య, అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలుగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేకుండా అనగ తొక్కుతూ వస్తున్న పార్టీలను, బీసీ కులాలు నిలదీయాలన్నారు. దేశం మొత్తంలో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమించటానికి ముందుకు వస్తున్న కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమం చేపట్టాలని గత ఏడాది పార్లమెంటులో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించినప్పటికీ ఆ మహిళా రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా అన్ని పార్టీలు కృషి చేయాలన్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించి బీసీ కులాల వారిని రాజకీయంగా సాంఘికంగా ఆర్థికంగా ఎదగడానికి ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ప్రయత్నించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేప నరసింహులు ఆడెపు నారాయణ కోడూరి చంద్రయ్య, దాసరి శ్రీనివాస్, కస్తులాపురి నరేందర్, మూల భాస్కర్ గౌడ్, ఎం.మన్మదా చారి, ముక్కెర మల్లేష్, దండెవేని శ్రీధర్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకనే రోడ్డు ప్రమాదాలు

- మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్



నవతెలంగాణ-హాజీపూర్

వాహనదారులు అజాగ్రతగా, అతి వేగంగా వాహనాలు నడుపడం, నిబంధనలు పాటించక పోవడంతోనే అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ అన్నారు. శనివారం రోడ్ భద్రత మాసోత్సవాల సందర్భంగా మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్, ట్రాఫిక్ ఏసీపీ నర్సిములు, మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్‌ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు జాగ్రత్తలు తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని డీసీపీ కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్‌లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్‌పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యతగా క్షతగాత్రులను దగ్గరలో ఉన్న ఆస్పత్రికి తరలిస్తే వారిని బతికించుకోవచ్చు అన్నారు. అదేవిదంగా త్వరలో లైసెన్స్ మేళా, ఆటో డ్రైవర్స్ కోసం వైద్య శిబిరం కూడా నిర్వహిస్తామని డీసీపీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ నరేష్ కుమార్, సిబ్బంది, ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : రోడ్డు బద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో క్యాతనపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డు బద్రతపై అవగాహన కల్పించారు. ఎక్కువశాతం మరణాలు హెల్మెట్ వాడకపోవటం వల్ల జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు మోటార్ సైకిల్‌తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదారులకు సూచించారు.

తాండూర్ : పోలీస్‌స్టేషన్ పరిధిలో జనవరి 14వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తాండూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ యోగేశ్వర్ సింగ్ జాదవ్ తోకలిసి రోడ్డు భద్రత గురించి వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ న్స్‌పెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అతిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. తాండూర్ ఎస్సై మాట్లాడుతూ డ్రైవర్లు రూల్స్‌ను పాటించి జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. మండలంలో గత ఏడాది 2023లో మొత్తం 12 రోడ్డు ప్రమాదాలు సంభవించగా ఇందులో నలుగురు చనిపోయారనితెలిపారు. 8 మంది గాయాల పాలైనట్లు చెప్పారు. వాహనదారులు బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలని, ప్రభుత్వం అనుమతి పొందిన బీమా సంస్థలు వాహనదారులకు అతి తక్కువ ప్రీమియంతో బీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఏఎస్సై లక్ష్మణ్ పాల్గొన్నారు.


రామకృష్ణాపూర్‌లో...

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

నవతెలంగాణ - కౌటాల



మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్స్ రూల్స్‌పై ఎస్సై మధూకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, పొల్యూషన్ కలిగి ఉండి హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలన్నారు. హెల్మెట్ కారణంగా అనుకోకుండా ప్రమాదాలు జరిగితే తలకు దెబ్బలు తగలకుండా సురక్షితంగా ఉంచుతుందని, ప్రాణాపాయం నుండి బయటపడవచ్చని తెలిపారు. వేగం ప్రమాదాలకు దారితీస్తుందని, నిదానమే ప్రదానమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఉన్నారు.

ఉర్దూ లైబ్రరీని సందర్శించిన మైనారిటీ అధికారి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్‌లో గల మౌలానా ఆజాద్ ఉర్దూ లైబ్రరీని శనివారం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ రాథోడ్ సందర్శించారు. లైబ్రరీలో గల వార్తాపత్రికల సంఖ్య, పాఠకుల సదుపాయానికి గల ఫర్నిచర్, మ్యాగజిన్‌లు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎండబ్ల్యూఓ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ఉర్దూ గ్రంథాలయానికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తామన్నారు. గ్రంథాలయానికి సున్నం, వార్తాపత్రికలతో పాటు సాహిత్య పుస్తకాలు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలు అందజేస్తామన్నారు. ఇందుకోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సౌకర్యాలు కల్పించేల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఉర్దూ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ సాంఘిక, సంక్షేమ స్వచ్ఛంద సంస్థలను సంప్రదించి పోటీ పరీక్షలకు కావాల్సిన వాటిని సిద్ధం చేస్తామన్నారు. దాతలు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు.

సాగు భూమిలో సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

1996లో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి గ్రామ దళితులకు రెండు ఎకరాల చొప్పున సాగు భూమిని ప్రభుత్వం అందించిందని, కానీ అక్కడ సౌకర్యాలు లేక పంటలు పండిచలేని స్థితి ఉందని భీంసరి ఎంపీటీసీ గంగాధర్ అన్నారు. నీరు, విద్యుత్ సౌకర్యాం కల్పించాలని కోరుతూ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్‌ను శనివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సౌకర్యాలు లేక వర్షాధితర పంటలనే కొనసాగిస్తున్నారని, దళితులు అభివృద్ధి చెందేలా పంట పొలాలకు నీరు సౌకర్యం కల్పించే దిశగా చూడాలని కోరారు. దీనిపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. భీంసరి గ్రామ దళితులకు తొలి దఫాలో 24 మందికి, రెండవ దఫాలో ఆరుగురికి రెండెకరాల చొప్పున ప్రభుత్వం సాగు భూమిని 1996లో ఇచ్చిందన్నారు. కానీ అక్కడ నీటి సౌకర్యం లేక పంటలు పండించలేని పరిస్థితి ఉందన్నారు. అధికారులు దళితులు సాగు చేసుకోవడానికి నీరు అందించేల విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

కౌలు రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-బోథ్

ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బోర్రన్న డిమాండ్ చేశారు. మండలంలోని బాబేర, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన కౌలు రైతులు ఆత్రం శ్రీనివాస్, ఆత్రం భీమ్ రావ్, ఆత్రం కాశిరామ్ కొన్ని రోజుల క్రితం పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామ సర్పంచ్ సురేష్‌తో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. సాగుచేస్తున్న సందర్భంలో వ్యవసాయానికి చేసిన అప్పులు, పంట దిగుబడులు పెట్టుబడలకి గల కారణాలను తెలుసుకున్నారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా ఆశించినంత దిగుబడి రాక పోవడంతో మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 194జీఓ ప్రకారంగా రూ.ఆరు లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కుటుంబ యజమానురాలికి నెలకు రూ.5 వేల పెన్షన్, పిల్లలకు ఉపాధి, విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఆయన వెంట రైతులు భీమ్‌రావ్, నవీన్ రాములు, సురేష్ ఉన్నారు.

రోడ్డుపై వ్యక్తి హఠాన్మరణం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నాగల్‌కొండ గ్రామంలో శుక్రవారం రోడ్డుపై ఓ వ్యక్తి హఠాన్మరణం పొందారు. గ్రామస్తులు, ఎస్సై రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవారిగూడకు చెందిన కురెంగ గంగారాం(35) గ్రామం నుండి కాలి నడకతో నాగల్‌కొండకు వచ్చాడు. హఠత్తుగా రోడ్డుపై పడి తలకు గాయమై మృతి చెందాడు. మద్యం తాగినట్టు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రత్యేక శ్రద్ధతో పరీక్షలకు సిద్ధం కావాలి



నవతెలంగాణ-తాంసి

ప్రణాళిక ప్రకారంగా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని జిల్లా విద్యాధికారి ప్రణీత అన్నారు. శనివారం భీంపూర్ మండల కేంద్రంతో పాటు ఆర్లీ-టీ, అంతర్గాం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి విద్యా బోధనపై విద్యార్థులతో సమీక్ష నిర్వహించి పరీక్షలకు విద్యార్థులు ఎలా సంసిద్ధం కావాలో సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు కూడా ఒక ప్రణాళికతో చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా ముందుకు సాగాలన్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పరీక్షలు రాసే విధంగా విద్యార్థులు ఉండాలని సూచించారు. ఇందులో ప్రధానోపాధ్యాయులు శిల్ప, శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

ప్రయివేట్ ఎలక్ట్రిషన్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమస్యలు పరిష్కరించాలని ప్రయివేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొయినుద్దీన్ కోరారు. జిల్లా కేంద్రంలో శనివారం ఎలక్ట్రిషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిషన్స్ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. అల్వా ఎడిసన్ బల్బు కనిపెట్టిన రోజులు ఎలక్ట్రిషన్ డేగా జరుపుకుంటామన్నారు. అసోసియేషన్ బలోపేతానికి అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగన్న, ఉపాధ్యక్షులు కాలు, సభ్యులు సురేష్, మహ్మద్, సాయి, పవన్, సంతోష్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలి

- ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు వందశాతం గిరిజన ప్రజలకు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం ఐటీడీఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఐటీడీఏ ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆదివాసీ, గిరిజన ప్రజలకు వందశాతం అమలయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్య, వైద్యం, మహిళా, శిశు సంక్షేమం, స్వయం ఉపాధి పథకాల మంజూరు వంటి అంశాలను ప్రతిష్టాంగా అమలుచేయాలన్నారు. ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం-జన్‌మన్) పథకం ద్వారా పీవీటీజీ కుటుంబాలకు తాగునీరు, విద్యుత్, రోడ్లు, నివాస గృహాలు, ఆరోగ్య, అంగన్‌వాడీ కేంద్రాలు, జీవనోపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలు, జీసీసీ మేనేజర్ రామానందం, ఏఓ రాంబాబు, డీఈ శివకుమార్, ఏటీడీఓ నిహారిక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీరు అందించేది ఎప్పుడూ..?

- సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు
- పరిష్కరించాలని ఆదేశించిన : ఎమ్మెల్యే రామారావు పటేల్



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్

నవతెలంగాణ-ముథోల్

గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు ఎప్పుడు అందిస్తారని ఏఈలను సభ్యులు నిలదీశారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పదవీ కాలం పూర్తయిన నేటికీ గ్రామాల్లో ఇంటింటా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైపులైనులు లీకేజీలతో సక్రమ నీరు అందడం లేదని, వచ్చేది వేసవి కాలమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరైన ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అధికారులను వారం రోజులోపల లీకేజీలను నిరోధించి తాగు నీరు అందేలా చూడాలని ఆదేశించారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకచ్చిన వాటిని క్షేత్రస్థాయిలోకి వెళ్లి అధికారులు వీలైనంత వరకు పరిష్కరించే దిశగా సాగాలన్నారు. ప్రతి అధికారి సమావేశానికి సమగ్ర నివేదికతో రావాలని సూచించారు. ముథోల్ విట్టోల్ ముద్గల్, భోరిగాం తదితర గ్రామాలలో నేటికీ పూర్తిస్థాయిలో తాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సభ్యులు రాజేందర్, భూమేష్ సత్తయ్య గౌడ్, లక్ష్మీనారాయణ, రాంచందర్ సభ దృష్టికి తెచ్చారు. గ్రామాల్లోని వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని, అవసరం ఉన్నచోట విద్యుత్ స్తంభాలను మంజూరు చేయాలని సభ్యులు కోరారు. ముథోల్‌లోని ప్రభుత్వ బాలిక పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని, పాఠశాల భవనాలు, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కస్తూర్బ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎమ్మెల్యే ఆయా అధికారులకు నివేదిక ప్రకారం ప్రతి గ్రామంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈనెల 31న సర్పంచుల పదవీ కాలం ముగియడంతో వారిని సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటిసారిగా సమావేశానికి హాజరైనసందర్భంగా ఎమ్మెల్యేను అధికారులు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి అతికోద్దీన్, ఎంపీడీఓ సురేష్ బాబు, జెడ్పీటీసీ సరోజన, సీడీపీఓ శ్రీమతి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

నవతెలంగాణ-బోథ్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ ఆదిలాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ప్రజా గొంతుకై ప్రజల పక్షాన పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇచ్చిన గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగిందన్నారు. జిల్లాలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ దండేవిఠల్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు కూడ అధైర్య పడవద్దని, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. అనంతరం బోథ్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీ గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈఓ



విద్యార్థికి ప్రశంస పత్రం అందిస్తున్న డీఈఓ ప్రణీత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థులు కష్టపడి చదువుతూ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈఓ ప్రణీత సూచించారు. ఈనెల 24న జిల్లా స్థాయి 51వ రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన మేళాలో రాష్ట్ర స్థాయికి సీబీఆర్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కే.రత్నపాల్ తయారు చేసిన మల్టీపర్పస్ డివైస్ ఫర్ అగ్రికల్చర్ ఎంపికైంది. కాగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈఓ ప్రణీత పాల్గొని విద్యార్థిని అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. అలాగే విజయవాడలో 28 నుంచి ఫిబ్రవరి 1వ తేది వరకు జరిగే రాష్ట్ర స్థాయి సదరణ్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌లో విద్యార్థి పాల్గొంటారని డీఈఓ తెలిపారు. ఇక్కడ ఎంపికైతే జాతీయ స్థాయికి ఈ ప్రదర్శణ ఎంపికవుతుందన్నారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఆరు సబ్ థిమ్స్‌లలో 16 ప్రదర్శనాలను రాష్ట్ర స్థాయికి పంపించామని తెలిపారు. రాష్ట్ర స్థాయికి 33 జిల్లాల్లో ఆదిలాబాద్ విద్యార్థి తయారు చేసిన ఈ ఎగ్జిబిట్ ఎంపికైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, కరస్పాండెంట్ శోభారెడ్డి, సీబీఆర్ ప్రిన్సిపల్ జీవన్ రెడ్డి, గైడ్ టీచర్లు సాయిరాం, రాగసుధ, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రైల్వే లైన్ సమితి దీక్షలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ అభివృద్ధికి ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వే ఎంతో ముఖ్యమని మున్నూరు కాపు సంఘం తాలుక అధ్యక్షుడు కాళ్ల విఠల్ అన్నారు. ఆర్అండ్‌బీ వద్ద రైల్వేలైన్ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం నాయకులు వారితో కలిసి దీక్షలో కూర్చున్నారు. అనంతరం మున్నూరుకాపు సంఘం తాలుక అధ్యక్షుడు కాళ్ల విఠల్ మాట్లాడుతూ ఆర్మూర్ వరకు రైల్వే లైన్ వేస్తే డైరెక్ట్‌గా మూడు నుంచి నాలుగు గంటల్లో హైదరాబాద్‌కు చేరుకోవచ్చన్నారు. ఇది సాధ్యమైతే ఆదిలాబాద్‌లో వాణిజ్య, వ్యాపార పరంగా ఎంతో అభివృద్ధి చెంతుందని, పాలక వర్గాలు ఆ దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి చైర్మెన్ నారాయణ, నరేందర్, దేవేందర్, శ్రీరామోజు అంజనేయులు, మున్నూరుకాపు సంఘం నాయకులు బండారి సతీష్, ఎర్రం నర్సింగ్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2న బెల్లంపల్లి పూల తోట వేలం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఐటీడీఏ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెల్లంపల్లి రోజ్ గార్డెన్ పూల తోట ఫిబ్రవరి 2వ తేదీన వేలం వేయనున్నట్టు ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్త ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ఎకరం స్థలంలో బంతి, చామంతి తోటలు ఉన్నాయని, ఇతర వివరాల కోసం ఐటీడీఏ ఉట్నూర్‌లోని ఉద్యానవన శాఖ అధికారి, సెల్ 9032313933 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

ఆటలతో స్నేహ భావం పెరుగుతుంది

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆటలతో స్నేహ భావం పెరుగుతుందని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. ఎంఐఎం ఆధ్వర్యంలో స్థానిక డైట్ మైదానంలో సలారే మిల్లత్ ఇంటర్ స్టేట్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కలిసి క్రికెట్ ఆడి ఉత్సహపరిచారు. పోటీలను మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అథితిగా హాజరై తిలకించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీ తరపున సలారే మిల్లాత్ పేరున క్రికెట్ టోర్నమెంట్‌ను కొనసాగిస్తున్నామన్నారు. మొదటి బహుమతి రూ. రెండు లక్షలు, రన్నర్‌కు రూ. లక్షతో పాటు మ్యాన్ ఆఫ్ ద సిరిస్‌కు ప్లాటిన బైకు అందించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 11న ఫైనాల్ మ్యాచ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహ్మద్ రోహిత్, షానవాజ్, షాహిద్ అహ్మద్ తవక్కల్ పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగం సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని గోలేటి గ్రామానికి చెందిన గుల్బం ప్రవళిక ఇటీవల విడుదలైన తెలంగాణ గ్రామీణ బ్యాంకు క్లర్క్ ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ప్రవళిక తండ్రి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఉద్యోగం సాధించిన ప్రవళికను ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గుల్బం చక్రపాణి, కొలిపాక కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ప్రతి ఒక విద్యార్థి ప్రవళికను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ క్యాలెండర్‌ను ఎస్పీ కే.సురేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) అచ్చేశ్వర రావు, జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ శంకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వామి, జాయింట్ సెక్రెటరీ బీజీమాన్, ఆర్.ఐ (అడ్మిన్) పెద్దన్న, ఆర్ఐ (ఎంటీఓ) అంజన్న, ఆర్ఐ (హోంగార్డ్స్) కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు ఆధార్ అప్‌డెట్ కేంద్రం



నవతెలంగాణ-తలమడుగు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన జాతీయ ఆదివాసీ న్యాయమహా అభియాన్(ప్రధానమంత్రి జన్‌మన్) కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ప్రత్యేకంగా గిరిజన కుటుంబాలకు ఆధార్ కార్డు అప్‌డెట్, నూతన కార్డుల కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల కుటుంబాలకు ఆధార్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఆధార్ కార్డు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండల అధికారులు కేంద్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమాకాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఆధార్ సెంటర్ నిర్వాకులు భాస్కర్, అంగన్‌వాడీలు మంజుల, జ్యోతి పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న బ్యాక్‌లాక్ పోస్టులు భర్తీ చేయాలి

నవతెలంగాణ-రెబ్బెన

కుమురం భీం జిల్లాలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాక్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకుడు కస్తూరి రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పోస్టులు భర్తీ చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాక్ పోస్టులను వెంటనే ప్రకటించాలన్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని, చట్టప్రకారం రావాల్సిన హక్కులను ప్రభుత్వం అమోదించాలని, అంత్యోదయ రేషన్‌కార్డులు మంజూరుచేయాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలుచేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఖానాపూర్

మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. గాంధీనగర్‌లో గల రెయిన్‌కొని వాగు బ్రిడ్జి కోసం తొలుత భూమి పూజ చేశారు. అక్కడి నుండి ఖానాపూర్ పట్టణంలోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సుర్జాపూర్ మేడమ్‌పల్లి మీదుగా సదర్‌మాట్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణపై అవగాహన

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని బండకాక గ్రామంలో శనివారం అటవీ సంరక్షణపై గ్రామస్తులకు డిప్యూటీ రేంజర్ స్వరోజరాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీ సంరక్షణ అందరి బాధ్యతని, దానికోసం గ్రామస్తులందరు సహకరించాలని కోరారు. పంట పొలాల్లో ఎటువంటి విద్యుత్ తీగలను అమర్చరాదని, అమర్చిన వారిపై కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. అటవీ జంతువులను వేటాడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవ్‌రావు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి క్రీడాకారులకు బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిలోని సీఈఆర్ క్లబ్‌లో జీఎం డి.రవిప్రసాద్ శనివారం 2022-23 నియర్‌బై స్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొన్న ఉద్యోగులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా డి.రవిప్రసాద్ మాట్లాడుతూ కోలిండియా స్థాయిలో పథకాలు సాధించి క్రీడాకారులు సింగరేణి సంస్థకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కోలిండియా, రాష్ట్రస్థాయిలో క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, పథకాలు సాధించిన క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్ఓటు జీఎం మచ్చగిరి నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీఓ ప్రశాంత్, బెల్లంపల్లి ఏరియా స్టోర్ కోఆర్డినేటర్ మురహరిరావు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్ పాల్గొన్నారు.

అభాగ్యురాలికి అండగా నిలిచారు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

పట్టణంలోని తిరందాజ్ టాకీస్ సమీపంలో అచేతనంగా పడి ఉన్న ఓ వృద్ధురాలికి ఆపన్నహస్తం అందించి అండగా నిలిచారు నౌగాంబస్తీకి చెందిన వివేకానంద యూత్ సభ్యులు. తిరందాజ్ టాకీస్ ఎదురుగా ఉన్న చెత్తకుప్పపై ఓ వృద్ధురాలు అచేతనంగా పడి ఉన్న విషయాన్ని శనివారం పాత్రికేయుడు బూర సమ్మయ్య సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నౌగాంబస్తీకి చెందిన తౌటం కిరణ్ కుమార్ స్పందించి వివేకానంద యూత్ సభ్యులతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. సదరు వృద్ధురాలు కాటం లక్ష్మిగా గుర్తించారు. రెండు నెలలుగా అక్కడే ఉంటోందని, కాలుపై నుంచి వాహనం వెళ్లడంతో అచేతనంగా పడి ఉందని గుర్తించారు. మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు కోంద్ర సునీల్, అనిల్, వంశీ, వెంకటేష్ , జూపాక సతీష్, స్వామి ఉన్నారు.